

తెలంగాణ ప్రభుత్వము



# నల్లగొండ జిల్లాలో పందుల పెంపకం దారుల ప్రాథమిక సహకార సంఘముల ఏర్పాటు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పందుల పెంపకందారులకు చేయూత నిచ్చి, ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతి మండలానికి ఒక ప్రాథమిక పందుల పెంపకం దారుల సహకార సంఘము ఏర్పాటుచేయాలని నిర్ణయించనైనది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లాలో జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణలో, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యములో జిల్లాలోని 31 మండలాలలో ఒకే రోజు అనగా **08-09-2017** న మండలానికి ఒకటి చొప్పున సహకార సంఘము ఏర్పాటు చేయబడుతుంది.

**సొసైటీలో చేరడానికి అర్హతలు :**

- సభ్యుడు 18 సంవత్సరముల వయస్సు నిండి ఉండాలి.
- ఒకటి లేదా రెండు పందులు కనిష్టముగా కలిగి ఉండాలి.
- పందులపెంపకము కుల వృత్తిగా ఉండాలి.
- ఎరుకల, మందుల, వడ్డెర, దొమ్మర, పిచ్చకుంట్ల (వంశీ రాజ్), శిక్కి లీగల్, దేవర, ఈరాముష్టి, బుడబుడకల, మెండిబందు కులాలకు చెందినవారై ఉండాలి.
- ఆధార్ కార్డు, కులం సర్టిఫికేట్, 2 ఫోటోలు డాక్టర్‌కు ఇవ్వాల్సి ఉంటుంది.
- రూ॥ 50/- సభ్యత్వ రుసుము, రూ॥ 1/- ప్రవేశ రుసుము, (మొత్తం రూ॥ 51/-) మండల పశువైద్య అధికారికి చెల్లించాల్సి ఉంటుంది.
- మండలములోని అన్ని గ్రామాలకు కలిపి, మండల స్థాయిలో ఏర్పాటయ్యే సంఘములో చేరాలి.
- సొసైటీ ఏర్పాటు తేది 08-09-2017
- సొసైటీ ఏర్పాటు సమావేశం నిర్వహించే స్థలం-ప్రతి మండలములోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో

జిల్లాలోని పందులపెంపకం దారులు వారి ఆధార్‌కార్డు, కులం సర్టిఫికేటు, 2 ఫోటోలు, రూ॥ 51/- లు మండల పశువైద్య అధికారికి **తేది: 08-09-2017** మధ్యాహ్నం 1 గంటలోపు చెల్లించాలి, **తేది : 08-09-2017** న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే సమావేశంలో పాల్గొని, ఆరోజే సొసైటీ ఏర్పాటుకు 9 మందితో కార్యవర్గం ఏర్పాటు చేసుకోవలసినదిగా కోరడమైనది.

జిల్లా పశువైద్య మరియు
పశుసంవర్ధక అధికారి, నల్లగొండ.

జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్
నల్లగొండ